నెల రోజుల తర్వాత సచివాలయానికి సీఎం

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాదాపు నెల రోజుల తర్వాత సచివాలయానికి వచ్చారు. ఆయన చివరగా గత నెల 28న సచివాలయానికి వచ్చారని అధికార వర్గాలు తెలిపాయి. ఆ రోజు ఇం దిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత ఇప్పటివరకు మళ్లీ సచివాల యం వైపు కన్నెత్తి చూడలేదని పేర్కొన్నాయి. జూబ్లీహిల్స్‌లోని తన ఇంటి నుంచే పాలన కొనసాగిస్తున్నారని, స మీక్ష పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంట ర్ నుంచి నిర్వహిస్తున్నారని తెలిపాయి. అధికారంలోకి వచ్చిన కొత్తలో రోజూ సచివాలయానికి వచ్చిన సీఎం.. కొన్ని నెలలుగా ఎప్పుడో ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. గతంలో కేసీఆర్‌ను పదేపదే విమర్శించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు అదే పని ఎందుకు చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వాస్తు మార్పులు చేసినా..

పాలనపరంగా ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, అసమర్థ విధానాలపై తీవ్ర విమర్శలు వస్తుండటంతో సచివాలయానికి వాస్తు మార్పులు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రెండు మూడు దశల్లో ఇప్పటివరకు వాస్తు మార్పులు జరిగాయి. సీఎం చాంబర్‌లో మార్పులు చేసినా, వచ్చిపోయే మార్గాలు మార్చుకున్నా, సచివాలయం ముందు గేట్లు తొలగించినా, కొత్తగా రోడ్లు వేసుకున్నా పెద్దగా మార్పు కనిపించడం లేదని రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే సచివాలయానికి రాకుండా ఇంటి నుంచి పాలన కొనసాగిస్తున్నారన్న చర్చ జరుగుతున్నది.

పరువు నష్టం కేసులో సీఎం రేవంత్ గైర్హాజరు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు దాఖలుచేసిన పరువునష్టం కేసు విచారణ వాయిదా పడింది. కేసు విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకాకపోవడంతో ఆయన తరపు న్యాయవాది గైర్హాజరు పిటిషన్ సమర్పించారు. దీంతో కోర్టు ఈ కేసు విచారణను వచ్చే 5కు వాయిదా వేసింది.

దళిత అభ్యర్థినే బలిపెడతరా!

- ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ ప్లాన్
- పాత్తులో దక్కేది రెండే సీట్లు
- క్రాస్ ఓటింగ్‌తోనే రెండో సీటు
- ప్రాణమిత్రుడి కోసం సీఎం పట్టు
- జీవన్‌రెడ్డికి మొండిచెయ్యే
- ఒకటి సీపీఐకి.. మరోసీటు మజ్లిస్
- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో నాలుగో అభ్యర్థిని దించే యోచన

అసెంబ్లీ బలాబలాలు ఇవే..

హైదరాబాద్, ఫిబ్రవరి 27(నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో దళిత అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బలి పెట్టనున్నదా? తొలి సీటు కొట్టేసి, పాత్తులో ఇచ్చేసి.. నాలుగో సీటును దళిత నేతకు వదిలేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నదా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు మొదలుపెట్టింది. మొత్తం 5 స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్ గరిష్ఠంగా మూడు ఎమ్మెల్సీ స్థానాలే గెలుచుకునే అవకాశం ఉన్నది. ఇందులో ఎన్నికల పొత్తు హామీ మేరకు ఒక స్థానం తమకు ఇవ్వాల్సిందేనని సీపీఐ పట్టుబడుతున్నది. మరో సీటు కోసం మజ్లిస్ లాబీయింగ్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ రెండూ పోతే కాంగ్రెస్ నికరంగా గెలిచేది ఒక సీటే. ఈ ఒక్క సీటును తన ప్రాణమిత్రుడు, ఓటుకు నోటు కేసు నిందితుడు వేంనరేందర్‌రెడ్డికి కట్టబెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి శాయశక్తుల కృషి చేస్తున్నట్టు తెలిసింది. కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సిట్టింగ్ స్థానాన్ని త్యాగం చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని పూర్తిగా పక్కకు పెట్టాని ఆ పార్టీ నిర్ణయించినట్టు తెలిసింది. నాలుగో సీటు కోసం దళిత అభ్యర్థిని నిలబట్టి బలిపెట్టే దిశగా కసరత్తు జరుగుతుందని గాంధీభవన్ వర్గాల్లోనే తీవ్ర చర్చ జరుగుతున్నది.

సీఎం ఫ్రెండ్‌కే తొలి ప్రాధాన్యం!

ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు వరకు కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ ఆశావాహులు దాదాపు 40 మంది పేర్లు తెర మీదికొచ్చాయి. కసరత్తుల అనంతరం తాజాగా నాలుగు నుంచి ఐదు గురి పేర్లు మాత్రమే మిగినట్టు తెలుస్తున్నది. ఈ ఐదుగురిలో సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు, ఆయన స్నేహితుడు వేంనరేందర్‌రెడ్డి పేరు ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం. ఆయన పేరునే ప్రతిపాదించాలని టీపీసీసీ మీద సీఎం ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తున్నది. రెండో అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, జీవన్‌రెడ్డి, మాదిగ సామాజికవర్గానికి చెందిన ముగ్గురు నేతల పేర్లు ప్రధానంగా చర్చకు వస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతానికి ఎంఐఎంతో పొత్తుకు కాంగ్రెస్ అధిష్ఠానానికి ఆసక్తి లేనట్టుగా తెలుస్తున్నది. ఏడు గురు ఎమ్మెల్యేల బలమున్న ఏంఐఎం పార్టీ బీఆర్ఎస్‌తో జత కలిస్తే మొదటికే మోసం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆందోళనతో ఉన్నట్టు సమాచారం.

సేఫ్ జోన్‌లో సీపీఐకి సీటు

ఒప్పందంలో భాగంగా ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని తమకు కేటాయించాలని సీపీఐ నేతలు పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ జాతీయ నేతలు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను ఆ పార్టీ నేతలు కలిశారు. దీంతో సీపీఐకి ఒక సీటు కేటాయిస్తే, నమ్మకంగా ఓటు వేసే ఎమ్మెల్యేలను కేటాయించి, సేఫ్ జోన్‌లో ఉంచేలా కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని చెప్తున్నారు. ఒకవేళ మజ్లిస్‌తో పొత్తు కుదిరినా వాళ్లకున్న ఏడుగురు ఎమ్మెల్యేల బలానికి తోడు కాంగ్రెస్ నుంచి 14 మంది నమ్మకంగా ఓటు వేసే ఎమ్మెల్యేలను అప్పగించి సేఫ్ జోన్‌లోనే ఉంచాలని కాంగ్రెస్ భావిస్తున్నది. ఒకవేళ మజ్లిస్‌తో పొత్తు లేకుంటే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దయాకర్ సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోతారని, లేకుంటే ఆయనే డేంజర్ జోన్‌లో ఉంటారని కాంగ్రెస్ వర్గాలే అంచనా వేస్తున్నాయి.

బలిపెట్టేది ఎవరిని?

బీఆర్ఎస్ పార్టీకి 38 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నది. అందులో10 మంది గోడదూకి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ తాము ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని బుకాయిస్తున్నారు. గద్వాల ఎమ్మెల్యే ఒక అడుగు ముందుకేసి తాను బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేనని, కాంగ్రెస్ నాయకులు కొందరు కావాలనే ఫెక్సీలలో తన ఫొటో వాడుకొని వ్యక్తిగత ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్నారని ఏకంగా పోలీసులకే ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వీళ్లు ఎటుపైపు ఉంటారనేది స్పష్టత లేదు. మరో ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీకి ఇచ్చే అసెంబ్లీ ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ పదవిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపితే, కాంగ్రెస్ నుంచి మూడో అభ్యర్థి (ఏంఐఎంతో పొత్తు కుదిరితే రెండోఅభ్యర్థి) బలికావాల్సి వస్తుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. కాంగ్రెస్, పీపీఐ, ఎంఐఎం కూటమిగా బరిలోకి దిగితే. కూటమి నాలుగో అభ్యర్థిగా అద్దంకి దయాకర్‌ను నిలబెట్టాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్టు తెలిసింది. తొలి ప్రాధాన్యం కింద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వేం నరేందర్‌రెడ్డికి టికెట్ ఇస్తున్నందున జీవన్‌రెడ్డిని పూర్తిగా పక్కనబెట్టి, నాలుగో అభ్యర్థి అద్దంకి దయాకర్‌ను నిలబెట్టేలా పావులు కదులుతున్నట్టు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

ఎస్సీ వర్గీకరణ సంపూర్ణం కాలేదు

- 11న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం: మందకృష్ణ మాదిగ

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్తున్నా.. అది సంపూర్ణం కాలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ అంటే ఏబీసీడీ జరగాలని, కానీ ప్రభుత్వం అలా చేయలేదని పేర్కొన్నారు. షమీమ్ అక్తర్ కమిషన్ తప్పులతడకగా మారిందని ఆరోపించారు. నిరుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గాంధీభవన్ సాక్షిగా ఎమ్మార్పీఎస్ నేతలపై దాష్టీకాన్ని సాగించారని.. ఫలితంగా అనేక మంది అమరులైయ్యారని గుర్తుచేశారు. మాదిగ అమరవీరులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం షమీమ్ అక్తర్ కమిషన్ తప్పులసవరణకు మార్చి 10 వరకు గడువు తీసుకుందని ఒకవేళ పరిష్కరించకపోతే.. 11న తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ల అద్దె చెల్లించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్ కృష్ణయ్య లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని బీసీ కాలేజీ హాస్టళ్ల అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖను రాసి, గురువారం విడుదల చేశారు. అద్దె చెల్లించకపోవడంతో హాస్టళ్లను ఖాళీ చేయాలని యజమానులు ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే చెల్లించకపోతే ఉద్యమానికి సిద్ధమవుతామని లేఖలో హెచ్చరించారు.

చేతులెత్తేసిన బోర్డు.. చేవలేని సర్కారు

మొదటిపేజీ తరువాయి...

రాజీపడింది. తెలంగాణ రైతాంగం ప్రయోజనాలను పణంగా పెట్టింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ల నుంచి నీటి వాటాలను తేల్చేందుకు ఇరు రాష్ట్రాల సెక్రటరీలు, ఈఎన్సీలతో కేఆర్ఎంబీ చైర్మన్ అతుల్‌జైన్ గురువారం మరోసారి జలసౌధలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఏపీ జలవనరులశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఇరు రాష్ట్రాల ఈఎన్సీలు అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఏపీ 55 టీఎంసీలు, తెలంగాణ 63 టీఎంసీలు కావాలని బోర్డు ఎదుట ప్రతిపాదనలు పెట్టాయి. సాగర్ ఆయకట్టుకు సాగునీరు అందించడం అత్యవసరమని, లేదంటే పంటలు ఎండిపోయే ప్రమాదముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పుడు తమకు 23 టీఎంసీలు కావాల్సిందేనని ఏపీ సర్కారు పట్టుబట్టినట్టు తెలిసింది. ఏపీ ఇప్పటికే కోటాకు మించి నీటిని తరలించిందని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో బోర్డు చైర్మన్ జోక్యం చేసుకుని ప్రస్తుతం రెండు రిజర్వాయర్లలో కలిపి 60 టీఎంసీలే అందుబాటులో ఉన్నాయని, డిమాండ్ల మేరకు నీళ్లను ఇవ్వలేమని చేతులెత్తేసినట్టు తెలిసింది. ప్రస్తుతం రెండు రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని రెండు రాష్ట్రాలు వివాదాలు లేకుండా వినియోగించుకోవాలని ఉచిత సలహా ఇచ్చినట్టు సమాచారం. తాగునీటి అవసరాలను మినహాయించి తెలంగాణకు 40 టీఎంసీలు, ఏపీకి 20 టీఎంసీలు కేటాయించినట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సాగర్ నుంచి ఏపీ 7 వేల క్యూసెక్కులు, తెలంగాణ 9 వేల క్యూసెక్కుల నీటిని తోడుతుండగా, 5000 క్యూసెక్కులనే డ్రా చేయాలని ఏపీకి సూచించినట్టు తెలిపాయి. శ్రీశైలం రిజర్వాయర్ 820 ఫీట్ల వరకు, సాగర్‌లో 515 ఫీట్ల వరకు మాత్రమే సాగు అవసరాలకు జలాలను వినియోగించుకోవాలని, ఆ తరువాత ఇరిగేషన్‌కు నిలిపేయాలని బోర్డు స్పష్టం చేసినట్టు తెలిసింది. వారం రోజుల తరువాతే సాగర్ నుంచి నీటి వినియోగాన్ని 5000 క్యూసెక్కులకు పరిమితం తగ్గిస్తామని ఏపీ వెల్లడించినట్టు అధికారవర్గాలు వివరించాయి. బోర్డు ప్రతిపాదించిన కోటాపై తెలంగాణ సైతం అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో ఎవరికి ఎంత అవసరమో తేల్చేందుకు ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ కావాలని, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించిన బోర్డు సమావేశాన్ని ముగించింది. చివరకు బోర్డు మీటింగ్ అనంతరం సమావేశ వివరాలను వెల్లడించేందుకు ఇరురాష్ట్రాల అధికారులు విముఖత చూపడం గమనార్హం.

చర్చల్లోనే ఏడు టీఎంసీలు మాయం

కృష్ణా బేసిన్‌లో ప్రాజెక్టుల్లో ఈ ఏడాది 1010కిపైగా టీఎంసీల జలాలు అందుబాటులోకి వచ్చాయి. అందులో తాత్కాలిక కోటాలో ఏపీకి 666 టీఎంసీలు కేటాయించగా, ఇప్పటికే 640 టీఎంసీలకుపైగా మళ్లించింది. ఆ రాష్ట్ర కోటాలో కేవలం మరో 25 టీఎంసీలే ఉన్నాయి. అయినప్పటికీ 55 టీఎంసీలు కావాలని పట్టుబడుతున్నది. మరోవైపు తెలంగాణకు తాత్కాలిక కోటాలో 344 టీఎంసీలు ఉండగా, ఇప్పటికి 210 టీఎంసీలకు మించి వినియోగించలేదు. ఇంకా రాష్ట్ర కోటాలో 134 టీఎంసీలు ఉన్నాయి. వేసవిలో తాగు, సాగు నీటి అవసరాలకు 63 టీఎంసీలు అవసరమవుతాయని బోర్డు ముందు ప్రతిపాదన పెట్టింది. కానీ శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీరు 60 టీఎంసీలేనని బోర్డు తేల్చింది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాలు సిగపట్లు పడుతున్నాయి. ఇంతకాలం మౌనంగా ఉన్న బోర్డు ఇప్పుడు సమావేశాలంటూ హడావుడి చేస్తుండగా, ఇప్పటికే వాటాకు మించి జలాలను వినియోగించుకున్న ఏపీ సర్కారు తన నీటి దోపిడీని యథేచ్ఛగా కొనసాగించేందుకు చర్చల పేరిట కాలయాపన చేస్తున్నది. వాస్తవానికి ఈ నెల 21న మీటింగ్ నిర్వహించాల్సి ఉండగా, వివిధ కారణాలతో గురువారం వరకు వాయిదా వేసింది. ఈ మధ్యలో ఒక్క సాగర్ నుంచే ఏడు టీఎంసీలను ఏపీ మళ్లించుకుపోయింది. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి నుంచి నీటి తరలింపును నిలిపివేసిన ఏపీ, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి జలాలను తరలించడం మొదలు పెట్టింది.

116 నుంచి 40 టీఎంసీలకు

ఏపీ ఇప్పుడు ఆయకట్టు పేరు చెప్పి సాగర్ కుడి కాల్వ నుంచి తన వాటాకు మించి నీటిని మళ్లించే డిమాండ్ పెట్టింది. తెలంగాణ సర్కారు మాత్రం చోద్యం చూస్తూ.. బోర్డుపై ఒత్తిడి పెంచకుండా, త్రీమెన్ కమిటీ సమావేశానికి డిమాండ్ చేయకుండా మౌనం వహించింది. రిజర్వాయర్లలో నీటినిల్వలు అడుగంటి, ఆయకట్టుకు ప్రమాదం ముంచుకువచ్చిన వచ్చిన పరిస్థితుల్లో ఇప్పుడు తాపీగా నిద్రలేచింది. తొలుత 134 టీఎంసీలు కోటాలో ఉన్నాయని చెప్పి, నీటి అవసరాలు 116 టీఎంసీలు ఉన్నాయని బోర్డు ముందు ఇండెంట్ పెట్టిన తెలంగాణ కేవలం వారం రోజుల్లోనే ఆ డిమాండ్‌ను 63 టీఎంసీలకు తగ్గించింది. ఆ మేరకైనా నీటివాటాను సాధించింది లేదు. తాజాగా బోర్డు ప్రతిపాదించిన 40 టీఎంసీలను వినియోగించుకునేందుకు తలూపి చేతులు దులుపుకున్నది.

ప్రొఫెసర్ల లాబీయింగ్!

మొదటిపేజీ తరువాయి...

ఉత్తర్వులు తీసుకొచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు ఫైలు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు చేరినట్టు తెలిసింది. ఒకేరోజు సమయం ఉండటంతో సీఎం ఆమోదం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం వ్యవసాయ శాఖ కీలక అధికారి ఒకరు సీఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరినట్టు తెలిసింది. అయితే ఇప్పటి వరకు అపాయింట్‌మెంట్ మాత్రం దొరకలేదు. ఒకవేళ ఏమైనా సమస్య తలెత్తితే, పాత తేదీతో ఉత్తర్వులు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి కొందరు వ్యక్తులు పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎవరెవరైతే విరమణకు దగ్గరగా ఉన్నారో వారందరి నుంచి ఆ నగదు వసూలు చేస్తున్నట్టు యూనివర్సిటీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. పెద్ద మొత్తంలోనే చేతులు మారుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే సంప్రదాయ యూనివర్సిటీలైన ఓయూ, కేయూ ఇతర వర్సిటీల్లో ప్రొఫెసర్ల వయసును ప్రభుత్వం 60 నుంచి 65 ఏండ్లకు పెంచింది. ఉద్యాన, వ్యవసాయ, వెటర్నరీ యూనివర్సిటీలు సాంకేతిక వర్సిటీలనే కారణంతో వీటిని పక్కకు పెట్టింది. అయితే ఈ మూడు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు తమకు కూడా పెంచాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఆ మూడు యూనివర్సిటీల ప్రొఫెసర్లు ఒకే వేదికపైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు.

తీవ్ర వ్యతిరేకత

ఉద్యోగ విరమణ వయసు పెంపును ఉద్యాన, వ్యవసాయ, వెటర్నరీ యూనివర్సిటీల్లోని అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ఇతర ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీరితోపాటు నిరుద్యోగ యువత కూడా వ్యతిరేకిస్తున్నది. మళ్లీ వయసు పెంచితే వాళ్లంతా ఇక్కడే తిష్ట వేస్తారని, తమకు ప్రమోషన్లు రావని వారంతా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మళ్లీ లాబీయింగ్ చేసుకొని హైదరాబాద్‌లోని కీలక పోస్టుల్లోనే తిష్ట వేసి, బదిలీలు లేకుండా చెలాయిస్తారని అంటున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

కేంద్రాన్ని అడిగే హామీలిచ్చారా?

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 27(నమస్తేతెలంగాణ): ప్రజలకు హామీలిచ్చే ముందు కేంద్రాన్ని అడిగే ఇచ్చారా? అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. హామీలు అమలు చేయడం చేతగాకే ప్రాజెక్టులు అడ్డుకుంటున్నానని తనపై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నయాపైసా లేదని తెలిపారు. రేవంత్‌రెడ్డికి పాలనపై, రాష్ట్ర సమస్యలపై కనీస అవగాహనలేదని ఎద్దేవా చేశారు. అందుకే నోటికొచ్చిన తీరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

నేడు రాష్ట్రానికి కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి

హైదరాబాద్, ఫిబ్రవరి 27(నమస్తే తెలంగాణ): ఇటీవల కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్ తొలిసారిగా రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం గాంధీభవన్‌కు చేరుకోనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ, ప్రభుత్వ పరిస్థితి, విధానాలపై సమీక్ష నిర్వహించనున్నారు.

బదిలీలకు నేడు ఆఖరి రోజు!

- అయినా ముందుకు కదలని ఫైల్
- జీవో-317 బదిలీలపై నిర్లక్ష్యం
- నేటిలోగా పూర్తిచేయాలని రాష్ట్ర సర్కారు ఆదేశం
- డీఏ ఏరియర్స్ కూడా 14 నెలలుగా పెండింగ్
- సమస్యలు పరిష్కరించాలని గురుకుల టీచర్ల డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): జీవో-317కు సంబంధించి స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ క్యాటగిరీల్లో ఇప్పటివరకు బదిలీలను పూర్తి చేయని శాఖలు ఈ నెల 28వ తేదీలోగా పూర్తి చేయాలని సర్కారు గడువు విధించింది. ఈ గడువు శుక్రవారంతో ముగియనున్నది. కానీ అందుకు సంబంధించిన ఫైల్ మాత్రం సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీలో అడుగు కూడా ముందుకు కదలడంలేదు. దీంతో సొసైటీ గురుకుల టీచర్లు, ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం జీవో-317లో భాగంగా మెడికల్, స్పౌజ్, మెడికల్ క్యాటగిరీల్లో బదిలీలకు వేర్వేరుగా అనుమతులను జారీ చేసింది. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అందులో ఎన్నింటిని తిరస్కరించారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలను డిపార్ట్‌మెంట్ల వారీగా పంపాలని కూడా ఈ ఏడాది జనవరిలోనే సర్కారు స్పష్టంచేసింది. ఆ మేరకు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తోపాటు బీసీ, జనరల్, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీల ఉన్నతాధికారులు సైతం అందుకు సంబంధించిన ఫైల్‌ను ప్రభుత్వానికి నివేదించారు. అందులో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఫైల్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తయింది. కానీ, గురుకులాలకు సంబంధించి ఫైల్ ఇప్పటికీ ముందుకు సాగడం లేదు.

ఫైల్‌ను వెనక్కి పంపిన జీఏడీ

సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ పంపిన ఫైల్‌పై జీఏడీ కొర్రీలు పెట్టింది. మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని, అనేక లోపాలున్నాయని పేర్కొంటూ, వాటన్నింటిని పునఃసమీక్షించి, ఫైల్‌ను మరోసారి పంపాలని సొసైటీకి తిరిగి పంపింది. ఆ ఫైల్ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి సొసైటీ సెక్రటరీ వద్దకు చేరింది. ఇప్పటికీ ఫైల్‌పై సొసైటీ నుంచి ఎలాంటి కదలిక లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. జీఏడీ ఎస్సీ గురుకుల సొసైటీ మళ్లీ ఫైల్‌ను పంపలేదు. ఆ ఫైల్ ఎక్కడ ఉన్న సంగతి తెలియని దుస్థితి నెలకొన్నది. సొసైటీ గురుకులంలో దాదాపు 130 మంది ఉద్యోగులు 317 కింద దరఖాస్తు చేసుకున్నారు. వారంతా ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం విధించిన గడువు మరో మూడు రోజుల్లో ముగియనున్నదని, కానీ సొసైటీ ఉన్నతాధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆదినుంచీ సొసైటీ ఉన్నతాధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం అవకాశం కల్పించినా నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి జీవో-317 బాధితులకు న్యాయం చేయాలని గురుకుల టీచర్లు డిమాండ్ చేస్తున్నారు.

డీఏ ఏరియర్స్ దీర్ఘకాలంగా పెండింగ్

బదిలీల అంశమే కాకుండా డీఏ ఏరియర్స్‌ను కూడా ప్రభుత్వం దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టింది. ఎస్సీ గురుకుల సొసైటీ టీచర్లు, ఉద్యోగులకు డీఏ ఏరియర్స్ కలిపి దాదాపు రూ.24.58 కోట్ల వరకు చెల్లించాల్సి ఉన్నది. రెండేండ్లుగా వాటిని చెల్లించని దుస్థితి నెలలొన్నది. ఇప్పటికీ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని గురుకుల టీచర్లు వాపోతున్నారు. ఇకనైనా స్పందించి బకాయిలను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పోరాటాలకు దిగక తప్పదని గురుకుల ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీల దొంగాట

- మొదటి నుంచి బీసీలను అణచివేసిందే కాంగ్రెస్
- కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలే అందుకు నిదర్శనం
- బీసీలకు న్యాయం చేసింది కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీయే
- బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముఠా గోపాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ రెండూ దొంగాట ఆడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆరోపించారు. బీసీలకు తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, ఆ పార్టీ నాయకులే అంటున్నారని చెప్పారు. బీసీలకు న్యాయం చేసింది కేసీఆరేనని స్పష్టం చేశారు. బీసీ కులగణన విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరి తప్పు అని బీసీ మేధావులు, విద్యార్థులు, బీసీ సంఘాలు ఆధారాలతో సహా చూపించాయని చెప్పారు. కుల గణన విషయంలో అందరితో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తున్నదని తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రీసర్వే చేస్తున్నదని, ఇది అందరి విజయమని అన్నార